847) పాడి / కాపీ

ప॥ అలమేలుమంగనీ వభినవరూపము । జలజాక్షు కన్నులకు చవులిచ్చేవమ్మా ॥

చ॥ గరుడాచలాధీశు ఘనవక్షముననుండి । పరమానంద సంభరితవై ।
నెరతనములు జూపి నిరంతరమునాథుని । హరుషింపగ జేసితి గదమ్మా ॥

చ॥ శశికిరణములకు చలువలచూపులు । విశదముగా మీద వెదజల్లుచు ।
రసికత పెంపున కరగించి యెప్పుడు నీ । వశముజేసుకొంటి వల్లభునోయమ్మా ॥

చ॥ రట్టడి శ్రీవేంకటరాయనికి నీవు । పట్టపురాణివై పరగుచు ।
వట్టిమాకులిగిరించు వలపుమాటలవిభు । జట్టిగొని పురమునసతమైతివమ్మా ॥